రోడ్డుకు అడ్డంగా నిర్మించిన గోడను తొలగించాలి

ధర్నా చేస్తున్న కాలనీవాసులు

నాగర్‌కర్నూల్‌టౌన్, ఏప్రిల్ 29 : పట్టణంలో మున్సిపల్ పరిధిలోని 17వ వార్డు బీసీకాలని, సాయినగర్ కాలనీ వాసులు పోవడానికి ఉన్న దారికి అడ్డుగా గోడను నిర్మించారని ఈ గోడను తొలగించాలని సీఐటీయూజిల్లా కార్యదర్శి శ్రీనివాస్ అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని 17వ వార్డులోని సాయినగర్ కాలనీలో బీసీ కాలనీ పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ. అనాధిగా ఉన్న బాటను మళ్లి చూడడం ద్వారా ప్రజలకు ఆటంకం కలిగిస్తున్న వ్యక్తుల పైన చర్యలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ పాపమ్మ, కాలనీవాసులు రాములు, కాలనీ అధ్యక్షుడు రమేశ్, కార్యదర్శి మధు దితరులు ఉన్నారు.

పాకిస్తాన్ తీరును ఖండిస్తూ కాగడాల ప్రదర్శన

అచ్చంపేటలో కాగడాల ప్రదర్శన చేస్తున్న ప్రజలు

అచ్చంపేట, ఏప్రిల్ 29: పాకిస్తాన్ ఉగ్రవాదుల పిరికిపంద చర్యను ఖండిస్తూ అచ్చంపేటలో కాగడాల ప్రదర్శన నిర్వహించారు. అంజనీమాత సేవా సమితి పట్టణంలోని నెహ్రూ చౌరస్తాలో సాయంత్రం ఉగ్రవాదుల దాడిలో మృతిచెందిన హిందువులకు కాగడాల ప్రదర్శనలతో నివాళులర్పించారు. పాకిస్తాన్ భారత్ మధ్య యుద్ధం వస్తే పీఎంకు అండగా నిలబడుతుని ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమంలో అంజనీమాత అధ్యక్షురాలు సునీత బాలు, కార్యనిర్వహణ అధ్యక్షుడు బాలాజీ, రంగినేని రవీందర్, శకుంతల, కృష్ణవేణి, వరలక్ష్మి, శేఖర్, ఆనంద్, వెంకటేశ్వర శర్మ పాల్గొన్నారు.

మహిళలకు ఆరోగ్యపరీక్షలు

సర్టిఫికెట్లు అందజేస్తున్న డీఎస్పీ

నాగర్‌కర్నూల్ టౌన్, ఏప్రిల్ 29 : ఆర్య వైశ్య ప్రభుత్వ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని పుల్లారెడ్డి దవాఖానలో మంగళవారం నిర్వహించిన రక్తదానశిబిరాన్ని డీఎస్పీ శ్రీనివాసులు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రక్తదానం చేయుట వలన వారి రక్తం మరొకరికి ప్రాణం పోస్తుందని, అత్యవసర సమయంలో రక్తం అందజేయడం మహా పుణ్యకారమన్నారు.

కార్యక్రమంలో డాక్టర్ పుల్లారెడ్డి, ఎస్సై గోవర్ధన్, జిల్లా మెడికల్ అసోసియేషన్ అధ్యక్షుడు సాయిబాబు, ఆర్య వైశ్యఉద్యోగుల సంఘం అధ్యక్షుడు మధుమోహన్, కార్యదర్శి సాయిశంకర్, సభ్యులు తదితరులు ఉన్నారు.

పారదర్శకంగా ఇందిరమ్మ ఇండ్ల ఎంపిక

అచ్చంపేట రూరల్, ఏప్రిల్29: అచ్చంపేట నియోజకవర్గానికి 3500 ఇండ్లు మంజూరైనా ఇందిరమ్మ ఇండ్లలబ్ధిదారులను పారదర్శకంగా ఎంపిక చేసినట్లు ఎమ్మెల్యే వంశీకృష్ణ అన్నారు. మంగళవారం క్యాంప్ కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఇండ్లుకట్టించి ఇస్తామని హామీ ఇచ్చినట్లు గుర్తుచేశారు. ఎంపికలో ఎటువంటి అవినితికి తావులేదన్నారు. కార్యక్రమంలో ఆర్డీవో మాధవి పాల్గొన్నారు.

ఇండ్ల జాబితా పరిశీలన

చారకొండ, ఏప్రిల్ 29 : రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల జాబితాలను మండలంలోని మర్రిపల్లి, బొడబండతండా, చంద్రాయనపల్లి తదితర గ్రామాల్లో ఆయా గ్రామాల ప్రత్యేక అధికారులు తనూజరాజ్, వెంకటేశ్ తదితరులు ఇంటింటికి వెళ్లి పరిశీలించారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు రవిశంకర్, శ్రీఫణి, నాయకులు పాల్గొన్నారు.

కోడేరులో..

కోడేరు, ఏప్రిల్ 29 : మండలకేంద్రంలో మంగళవారం ఇండ్లను ఎంపీడీవో శ్రావణ్‌కుమార్ పరిశీలించారు. కార్యక్రమంలో కార్యదర్శి రవి తేజ పాల్గొన్నారు.

కల్వకుర్తిలో..

కల్వకుర్తి రూరల్, ఏప్రిల్ 29 : మండలంలోని గుండూరు గ్రామంలో ఎంపీడీవో వెంకట్రాములు ఇండ్లకు దరఖాస్తు చేసుకున్న వారి జాబితాను మంగళవారం పరిశీలించారు. కార్యక్రమంలో సూపరింటెండెంట్ విజయ్‌భాస్కర్, సీనియర్ అసిస్టెంట్ ఫిరోజ్‌ఖాన్, జేఏ రాఘవేందర్, పంచాయతీ కార్యదర్శి వీర స్వామి ఉన్నారు.

అంబలికేంద్రం ప్రారంభం

కొల్లాపూర్ రూరల్, ఏప్రిల్ 29 :మాజీ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్‌రెడ్డి సహకారం అంబలి కేంద్రం ప్రారంభించామని ప్రజాసేవా సంస్థ ప్రతినిధులు అన్నారు. మండలంలోని రామాపురంలో ప్రజలు వడదెబ్బకు గురికాకుండా గ్రామంలో పేద ప్రజలకు వృద్ధులకు దప్పిక తీర్చడానికి అంబలి కేంద్రాన్ని ప్రారంభించినట్లు చంద్రయ్య తెలిపారు. ఈ సందర్భంగా బీరం హర్షవర్ధన్‌రెడ్డి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో సంఘం సభ్యులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి తీవ్ర గాయాలు

వంగూరు, ఏప్రిల్ 29 : రోడ్డుపై వేసిన వరి కుప్పల కారణంగా జరిగిన ప్రమాదంలో ఓ వ్యక్తి తీవ్ర గాయలైన ఘటన మండలంలోని కొండారెడ్డిపల్లి శివారులో మంగళవారం రాత్రి చోటు చేసుకున్నది. ప్రత్యక్ష సాక్షుల కథనం ప్రకారం ఉప్పునుంతల మండలం తిరుమలగిరికి చెందిన సత్యం(40) కల్వకుర్తికి ద్విచక్రవాహనంపై వెళ్తుండగా, మండలంలోని కొండారెడ్డిపల్లి–పొల్కంపల్లి మధ్యన రోడ్డుపై పెట్టిన వరికుప్పను ప్రమాదవశాత్తు ఎక్కించి పడిపోయాడు. సత్యంకు బలమైన గాయాలయ్యాయి. వెంటనే అతడిని 108 ద్వారా కల్వకుర్తి ప్రభుత్వ దవాఖానకు తరలించారు. పరిస్థితి విషమంగా వుందని తెలిసింది.

పోలీసులు దవాఖానకు వెళ్లినట్లు సమాచారం.

బహిరంగ ప్రకటన

ఇందుమూలముగా సమస్త ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా, Rathlavath Ravi Nayak S/o Nanu Nayak, age 42 years, Occ: Agriculture, R/o Nagulapally Thanda, Kodair Mandal, Nagarkurnool Dist. **Applicant / Borrower,** నా క్లయింట్ అయిన శ్రీరాం ఫైనాన్స్ లిమిటెడ్, కొల్లాపూర్ బ్రాంచ్ గారికి ఇట్టి ఆస్తిని తనఖా (Mortgage) పెట్టి అప్పు తీసుకోవటానికి దరఖాస్తు చేసియున్నారు. ఇట్టి ఆస్తి విషయములో ఎవరికైనా ఎలాంటి హక్కు గాని, ఆక్షేపణలు గాని ఉన్న యెడల ఈ క్రింది అడ్రస్సుకు (3) రోజుల లోపల తెలియజేయగలరు. లేని పక్షంలో ఇట్టి ఆస్తిపై ఎలాంటి అభ్యంతరములు లేవని భావించి నా క్లయింట్ అయిన శ్రీరాం ఫైనాన్స్ లిమిటెడ్, కొల్లాపూర్ బ్రాంచ్ వారు షెడ్యూల్డ్ ఆస్తిని తనఖా పెట్టుకొని అప్పును మంజూరు చేయుదురు. తరువాత వచ్చిన ఆక్షేపణలు చెల్లనేరవు.

SCHEDULE OF THE PROPERTY:

H.No.1-70 in a plot with plot area 190.66 Sq.yards with RCC roof plinth area 1221 Sq.feet Situated at Nagulapally thanda Village, Kodair Mandal, Nagarkurnool Dist., with the boundaries: **East:** 12 feet road, **West:** House of R.Basha, **North:** 20 feet road, **South:** House of Narasihma.

B. GOPAL REDDI, M.Com., LLB, Advocate, H.No.38-25, 4th Floor, Sri Bommireddy's Complex, Vallabhnagar, Wanaparthy Town & Dist. Cell:9490007106

బహిరంగ ప్రకటన

ఇందుమూలముగా సమస్త ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా, Jammula Saidulu S/o Jammula Sailu, age 39 years, Occ: Business, R/o H.No.1-75, Chowlapally Village, Achampet Mandal, Nagarkurnool Dist., **Applicant / Borrower,** నా క్లయింట్ అయిన శ్రీరాం ఫైనాన్స్ లిమిటెడ్, కొల్లాపూర్ బ్రాంచ్ గారికి ఇట్టి ఆస్తిని తనఖా (Mortgage) పెట్టి అప్పు తీసుకోవటానికి దరఖాస్తు చేసియున్నారు. ఇట్టి ఆస్తి విషయములో ఎవరికైనా ఎలాంటి హక్కు గాని, ఆక్షేపణలు గాని ఉన్న యెడల ఈ క్రింది అడ్రస్సుకు (3) రోజుల లోపల తెలియజేయగలరు. లేని పక్షంలో ఇట్టి ఆస్తిపై ఎలాంటి అభ్యంతరములు లేవని భావించి నా క్లయింట్ అయిన శ్రీరాం ఫైనాన్స్ లిమిటెడ్, కొల్లాపూర్ బ్రాంచ్ వారు షెడ్యూల్డ్ ఆస్తిని తనఖా పెట్టుకొని అప్పును మంజూరు చేయుదురు. తరువాత వచ్చిన ఆక్షేపణలు చెల్లనేరవు.

SCHEDULE OF THE PROPERTY:

Plot No.198, with plot area 121 Sq.yards in Sy.No.29 & 30 Situated at Tangapur Village, Achampet Town, Municipality, Nagarkurnool Dist., with the boundaries: **East:** Plot No.192, **West:** 25 feet Road, **North:** 20 Plot No.197, **South:** Plot No.199.

B. GOPAL REDDI, M.Com., LLB, Advocate, H.No.38-25, 4th Floor, Sri Bommireddy's Complex, Vallabhnagar, Wanaparthy Town & Dist. Cell:9490007106

బహిరంగ ప్రకటన

ఇందుమూలముగా సమస్త ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా, Vadla Kurumurthy S/o Vadla Kistappa R/o Kollapur Town, Nagarkurnool Dist., **Applicant / Borrower,** Smt. Avancha Sujatha W/o V. Kurumurthy, age 36 years, Occ: House wife, R/o H.No.1-7-141, Girls High School, Kollapur Town & Mandal, Nagarkurnool Dist., **Co-applicant / Guarantor** నా క్లయింట్ అయిన శ్రీరాం ఫైనాన్స్ లిమిటెడ్, కొల్లాపూర్ బ్రాంచ్ గారికి ఇట్టి ఆస్తిని తనఖా (Mortgage) పెట్టి అప్పు తీసుకోవటానికి దరఖాస్తు చేసియున్నారు. ఇట్టి ఆస్తి విషయములో ఎవరికైనా ఎలాంటి హక్కు గాని, ఆక్షేపణలు గాని ఉన్న యెడల ఈ క్రింది అడ్రస్సుకు (3) రోజుల లోపల తెలియజేయగలరు. లేని పక్షంలో ఇట్టి ఆస్తిపై ఎలాంటి అభ్యంతరములు లేవని భావించి నా క్లయింట్ అయిన శ్రీరాం ఫైనాన్స్ లిమిటెడ్, కొల్లాపూర్ బ్రాంచ్ వారు షెడ్యూల్డ్ ఆస్తిని తనఖా పెట్టుకొని అప్పును మంజూరు చేయుదురు. తరువాత వచ్చిన ఆక్షేపణలు చెల్లనేరవు.

SCHEDULE OF THE PROPERTY:

I) Plot No.97 with plot area 150 Sq.yards in Sy.No.162/3/2/1, 164/3/2/1, 162/3/2, 164/3/2, 164/3/1, 164/3/2/1, 164/3/2, 164/3/1 situated at Peddadagada Village, Chnnambavi Mandal, Wanaparthy Dist., with the boundaries: **East:** 30 feet road, **West:** Plot No.103, **North:** Plot No.98, **South:** Plot No.96.

II) Plot No.109 with plot area 150 Sq.yards (45' x 30') in Sy.No.162/3/2/1, 164/3/2/1, 162/3/2, 164/3/2, 164/3/1, 164/3/2/1, 164/3/2, 164/3/1 situated at Peddadagada Village, Chnnambavi Mandal, Wanaparthy Dist., with the boundaries: **East:** 30 feet road, **West:** Plot No.118 & 119, **North:** Plot No.110, **South:** Plot No.108.

B. GOPAL REDDI, M.Com., LLB, Advocate, H.No.38-25, 4th Floor, Sri Bommireddy's Complex, Vallabhnagar, Wanaparthy Town & Dist. Cell:9490007106

కాంగ్రెస్ పతనం ప్రారంభం

- లక్షలమందిని చూసి.. అధికార పార్టీలో ప్రకంపనాలు
- విలేకరుల సమావేశంలో బీఆర్ఎస్ నాయకులు

బిజినేపల్లిలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న మాజీ ఎంపీపీ శ్రీనివాస్‌గౌడ్

తిమ్మాజీపేట, ఏప్రిల్ 29 : వరంగల్‌లో జరిగిన బీఆర్ఎస్ రజతోత్సవ సభతో అధికార కాంగ్రెస్ పార్టీ పతనం ప్రారంభమైందని బీఆర్ఎస్ నాయకులు పేర్కొన్నారు. మంగళవారం మండలకేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పార్టీ మండల అధ్యక్షుడు జోగుప్రదీప్, మాజీ ఎంపీపీ రవీంద్రనాథ్ రెడ్డి, మాజీ మండల సర్పంచుల సంఘం అధ్యక్షుడు వేణుగోపాల్ గౌడ్, మార్కెట్‌కమిటీ మాజీడైరక్టర్ హుస్సేనిలు మాట్లాడారు. సభనా భూతో నాభవిష్యత్తుఖాజరి గుదన్నారు. కేసీఆర్ పిలుపుతో రాష్ట్రం నలుమూలల నుంచి లక్షలాది ప్రజలు సభకు నీరాజనం పట్టారన్నారు. ప్రభుత్వం ఎన్ని అడ్డంకులు సృష్టించినా, కృత్రిమంగా ట్రాఫిక్‌జామ్‌లతో సభకు పోకుండా అడ్డుకున్నందుకు ప్రయత్నాలు చేసినా, కేసీఆర్‌ను చూసేందుకు, ఆయన మాటలు వినేందుకు లక్షల మంది వచ్చారన్నారు. ఇంకా లక్షలాది మంది ట్రాఫిక్‌లో చిక్కుకపోయి, వాహనాలు కదిలేపరిస్థితి లేక కిలోమీటర్ల దూరం కాలినడకన సభకు చేరుకున్నారని తెలిపారు. కేసీఆర్ ప్రసంగాన్ని వీక్షించిన వారితో పాటు, కోట్లాదిమంది

టీవీలలో, ఇతర సోషల్ మీడియా ప్లాట్‌ఫారంలో చూశారన్నారు. సభకు ప్రకృతి సహకరించిందని, ఈ సభతో రాష్ట్రంలో కేసీఆర్, బీఆర్ఎస్‌పై ఉన్న అభిమానం, కాంగ్రెస్ ప్రభుత్వంపై వ్యతిరేకత తేట్లతెల్లమైందని వారు తెలిపారు. కాంగ్రెస్ మంత్రులు, నాయకులు సభ ఫెయిల్ అంటు చేస్తున్న ప్రచారాన్ని బీఆర్ఎస్ నాయకులు తిప్పికొట్టారు. గత రెండు రోజులలుగా ఏ గ్రామంలో నలుగురు కలిసిన సభ గురించి,కేసీఆర్ ప్రసంగం గురించి మాట్లాడుకుంటున్నారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల ఆకాంక్షలు నెరవేర్చడంలో పూర్తిగా విఫలమైందని, ఆరు గ్యారెంటీలు, ఎన్నికల హామీలను అటకెక్కించిందని, ప్రభుత్వంపై ప్రజలు ఆగ్రహంగా ఉన్నారన్నారు. అవకాశం కోసం ప్రజలు ఎదురు చూస్తున్నారని, రానున్న రోజుల్లో బుద్ధి చెప్పడం ఖాయమన్నారు. ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే వెంటనే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో స్వామి, మోహన్‌హారి, అయూబ్‌ఖాన్, మల్లయ్య, రఫీక్, వెంకటేశ్, సలావుద్దీన్, నవీన్‌రాజ్, రమాకాంత్, ఇబ్రహీం పాల్గొన్నారు.

సభకు తరలివచ్చిన వారికి కృతజ్ఞతలు

బిజినేపల్లి, ఏప్రిల్ 29 : రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేయాలని, వరంగల్‌లో జరిగిన రజతోత్సవ సభకు వచ్చిన ప్రతి కార్యకర్తకు మాజీ ఎంపీపీ శ్రీనివాస్‌గౌడ్ కృతజ్ఞతలు తెలిపారు. మంగళవారం మండలం కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఆరు గ్యారంటీలను ప్రతిఒక్కటి అమలు చేసి తీరాలన్నారు. వరంగల్‌లో జరిగిన సభ పూర్తిస్థాయిలో సక్సెస్ అయ్యిందన్నారు. బీఆర్ఎస్ సభ గురించి మంత్రులు తోచినట్లు మాట్లాడడం సరికాదన్నారు. మాజీ ఎమ్మెల్యే మర్రి జనార్దన్‌రెడ్డి పిలుపు మేరకు నియోజకవర్గం నుంచి వేలాదిగా సభకు తరలిరావడం జరిగిందని, ప్రతిగ్రామంలో జెండావిష్కరణ చేయడం తోపాటు భారీ ఎత్తున సభకు తరలివెళ్లడం జరిగిందన్నారు. స్వచ్ఛందంగా మర్రి జనార్ధన్‌రెడ్డిపై ఉన్న అభిమానంతో సభకు వెళ్లడం జరిగిందన్నారు. సభను స్ఫూర్తిగా తీసుకొని మున్ముందు మరిన్ని కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందన్నారు. త్వరలోనే నియోజకవర్గంలో మర్రి జనార్దన్‌రెడ్డి పర్యటించనున్నట్లు తెలిపారు. గ్రామీణస్థాయిలో బీఆర్ఎస్ పార్టీ విస్తృతంగా పనిచేస్తుందన్నారు. సమావేశంలో మహేశ్వర్ రెడ్డి, అశోక్, బాల స్వామి, మాధవ రెడ్డి, లక్ష్మయ్య, తిరుపతిరెడ్డి, శేఖర్‌రావు, భూపాల్ రెడ్డి, కృష్ణయ్య, మహేశ్‌రావు, గఫూర్ ఉన్నారు.

విజయవంతం చేసిన వారికి కృతజ్ఞతలు

నాగర్‌కర్నూల్ టౌన్, ఏప్రిల్ 29 : మాజీ ఎమ్మెల్యే మర్రి జనార్దన్‌రెడ్డి ఆధ్వర్యంలో బీఆర్ఎస్ రజతోత్సవ సభకు మండలం నుంచి పెద్దఎత్తున హాజరై విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికీ మాజీ జెడ్పీటీసీ శ్రీశైలం కృతజ్ఞతలు తెలిపారు. జిల్లా కేంద్రంలోని మాజీ ఎమ్మెల్యే మర్రి నివాసంలో మండల నాయకులతో కలిసి విలేకరులతో మాట్లాడుతూ.. మాజీఎమ్మెల్యే మర్రి జనార్దన్‌రెడ్డి ఆదేశాలమేరకు సభకు హాజరై విజయవంతం చేసిన ప్రతి పార్టీ నాయకుడికి, కార్యకర్తకు అభిమానులకు కృతజ్ఞతలు తెలిపారు.సమావేశంలో మాజీమార్కెట్ చైర్మన్ వెంకటయ్య, ఎంపీపీ నర్సింహారెడ్డి, నాగయ్య, చంద్రశేఖర్ రెడ్డి, మణ్యపురెడ్డి, కృష్ణారెడ్డి, రామకృష్ణారెడ్డి, మల్లేశ్ ఉన్నారు.

విజయవంతంగా సభ

పెద్దకొత్తపల్లి, ఏప్రిల్ 29 : పార్టీ రజతోత్సవ సభ విజయవంతమైనట్లు బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు గణేశ్ రావు అన్నారు. మంగళవారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ.. ఈ నెల 27న వరంగల్‌లో జరిగిన రజతోత్సవ సభకు మండలంనుంచి భారీగా తరలివెళ్లి విజయవంతం చేసినట్లు తెలిపారు. మండల కేంద్రంతో పాటు గ్రామాల నుంచి భారీగా తరలి వచ్చిన కార్యకర్తలకు ధన్యవాదాలు తెలిపారు.

పార్టీ కార్యకర్తలల్లో నూతన ఉత్సాహం వచ్చినట్లు పేర్కొన్నారు. భవిష్యత్తు బీఆర్ఎస్‌పార్టీదేనని తెలిపారు.

తిమ్మాజిపేటలో సమావేశంలో మాట్లాడుతున్న బీఆర్ఎస్ నాయకులు

నాగర్‌కర్నూల్‌లో సమావేశంలో మాట్లాడుతున్న మాజీ జెడ్పీటీసీ శ్రీశైలం

అంబేద్కర్ జాతరను జయప్రదం చేయాలి

కల్వకుర్తి రూరల్, ఏప్రిల్ 29 : మే 14న జిల్లా కేంద్రంలో నిర్వహించనున్న అంబేద్కర్ జాతరను విజయవంతం చేయాలని జాతర కమిటీ అధ్యక్షుడు గడ్డం విజయ్ కోరారు. మంగళవారం కల్వకుర్తి పట్టణంలోని ఆర్‌అండ్‌బీ అతిథిగృహంలో నియోజకవర్గంలోని ఆయా మండలాల కార్యకర్తల సమావేశం నిర్వహించి పలు అంశాలను మాట్లాడారు.

కొడుకులపై తండ్రి ఫిర్యాదు

కొల్లాపూర్, ఏప్రిల్ 29 : పెంచి పెద్ద చేసిన పిల్లలు నేడు వయస్సు మళ్లిన తర్వాత తమను పట్టించుకోవడం లేదని కొడుకులపై తండ్రి పోలీసులకు ఫిర్యాదు చేసిన ఘటన మంగళవారం కొల్లాపూర్‌లో చోటుచేసుకున్నది. మండలంలోని కుడికిళ్ల గ్రామానికి చెందిన నాగేంద్రం తన కొడుకులపై డీఎస్పీ, కొల్లాపూర్ సీఐకి ఫిర్యాదు చేశారు. తనకువున్న నాల్గుఎకరాల పొలంలో బలవంతంగా తనను, తన భార్యను వేధింపులకు గురి చేసి మూడు ఎకరాల పొలాన్ని తమ పేరుపై చేయించుకున్నారని ఫిర్యాదు చేశారు. అంతేకాక సదరు గ్రామంలో నివాసంవుండే ఇంటిని తన ప్రమేయం లేకుండా విక్రయించారన్నారు. తమకు న్యాయం చేయాలని పోలీసులను ఆశ్రయించారు. నాగేంద్రం కొడుకుల్లో ఒక్కరు కానిస్టేబుల్‌గా పనిచేస్తుండటం కొసమెరుపు.

నేడు డయల్ యువర్ డీఎం

నాగర్‌కర్నూల్‌టౌన్, ఏప్రిల్ 29 : జిల్లా కేంద్రంలోని ఆర్టీసీ డిపోలో బుధవారం నాడు డయల్ యువర్‌డీఎం కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు డీఎం యాదయ్య మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు. సలహాలు, సూచనలు, సమస్యలుంటే 7382446772కి సంప్రదించాలని తెలియజేశారు.

చట్టాలను పునరుద్ధరించాలి

లింగాల, ఏప్రిల్ 29: కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నాలుగుకోడ్‌లను రద్దుచేసి 29 కార్మికచట్టాలను పునరుద్ధరించాలని చేపట్టనున్న దేశవ్యాప్త సమ్మెను విజయవంతం చేయాలని సీఐటీ జిల్లా కార్యదర్శి శంకర్‌నాయక్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో అంగన్‌వాడీ టీచర్లు, ఆశవర్కర్లతో కలిసి సూపర్‌వైజర్ గిరిజకు నమ్మె నోటీసు అందజేశారు. కార్యక్రమంలో మంజుల, శాంతమ్మ, పాల్గొన్నారు.

బార్లకు టెండర్లు దక్కించుకున్న రాజేశ్‌రెడ్డి, ఆనంద్ రెడ్డి

అచ్చంపేటరూరల్, ఏప్రిల్ 29: మున్సిపాలిటీకి ముంజూరైన రెండు బార్లకు మంగళవారం జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలోని వీడియో కాన్ఫరెన్స్ హాల్లో టెండర్లు లాటరీ పద్ధతిలో డ్రా తీశాకు. వనపర్తికి చెందిన రాజేశ్‌రెడ్డి, హైదరాబాద్‌కు చెందిన ఆనంద్‌రెడ్డి దక్కించుకున్నారు. 2 బార్లకు మొత్తం 18 మంది బార్ల కోసం టెండర్లు వేశారని జిల్లా ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ అధికారిణి గాయత్రి తెలిపారు. కార్యక్రమంలో ఎక్సైజ్ సీఐ కృష్ణ, ఎస్సై సతీశ్ కుమార్ పాల్గొన్నారు.

సీనియర్ ఫార్మాసిస్ట్‌గా మనోహర్

కల్వకుర్తి రూరల్, ఏప్రిల్ 29 : ప్రభుత్వం ప్రభుత్వ దవాఖానాలో పనిచేస్తున్న గ్రేడ్–1 ఫార్మాసిస్ట్‌లను, సీనియర్ ఫార్మాసిస్ట్ ఆఫీసర్‌లుగా, గ్రేడ్–2 ఫార్మాసిస్ట్‌లుగా అప్‌గ్రేడ్ చేస్తూ ఈ నెల 25న ఉత్తర్వులు జారీ చేసింది. మంగళవారం కల్వకుర్తి ప్రభుత్వ దవాఖానలో విధులు నిర్వహిస్తున్న మైకెల్ మనోహర్ సీనియర్ ఫార్మాసిస్ట్‌గా, కావ్య, కవితలను ఫార్మాసిస్ట్ అధికారులుగా అప్‌గ్రేడ్ చేస్తూ ఉత్వర్వులు జారీ చేయడంతో దవాఖాన సూపరింటెండెంట్ శివరాం, వైద్యులు, వైద్య సిబ్బంది వారిని అభినందించారు.

బ్లాక్‌గ్రానైట్ పర్యావరణపై ప్రజాభిప్రాయసేకరణ

తాసీల్దార్‌కు వినతిపత్రం అందజేస్తున్న రైతులు

చారకొండ, ఏప్రిల్ 29 : చారకొండ మండలంలోని సిరుసనగండ్ల శివారులో సర్వేనెం 182లో 7.70 హెక్టార్‌లో అజీముద్దీన్ ప్రతిపాదిత బ్లాక్ గ్రానేట్ తీసేందుకు పర్యావరణ అనుమతులపై కాలుష్య నియంత్రణ మండలి ఆధ్వర్యంలో మంగళవారం బ్లాక్ గ్రానైట్ వద్ద ప్రజాభిప్రాయ సేకరణ ఏర్పాటు చేశారు. ప్రజాభిప్రాయ సేకరణ కార్యక్రమంలో ఆర్డీవో శ్రీను, తాసీల్దార్ సునిత, పర్యావరణ కాలుష్య నియంత్రణ మండలి ఇన్‌స్పెక్టర్ సురేశ్‌బాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. నూతనపరికరాలతో ఎలాంటిశబ్దాలు, దుమ్ము, దూళి రాకుండా గ్రాపైట్ తవ్వకాలు జరపాలన్నారు.

గ్రానైట్ తవ్వకాలను అడ్డుకుంటాం

బ్లాక్ గ్రానైట్ తవ్వకాలకు ప్రభుత్వం ఇచ్చిన అనుమతులు ఆపాలని, లేని పక్షంలో గ్రానైట్ తవ్వకాలను అడ్డుకుంటామని తాసీల్దార్ సునితకు మాజీ ఉపసర్పంచ్ పశుల శ్రీను, రైతులు తాసీల్దార్ సునీతకు విన్నవించారు. గుట్ట ప్రాంతంలో మైనింగ్ చేపడితే అనుసరించి ఉన్న వ్యవసాయ పొలాలకు మైనింగ్ ప్రభావం చాలా ఉంటుందని తీవ్రంగా నష్టపోతుని చెప్పారు.

సమాచార హక్కుచట్టంపై అవగాహన కల్పించాలి

సమావేశంలో మాట్లాడుతున్న అదనపు కలెక్టర్ దేవసహాయం

- **అదనపు కలెక్టర్ దేవసహాయం**

నాగర్‌కర్నూల్, ఏప్రిల్ 29 : సమాచార హక్కుచట్టం, గ్రామసభ నిర్మాణ సామర్థ్యంపై ప్రజలకు విస్తృత అవగాహన కల్పించాలని అదనపు కలెక్టర్ దేవసహాయం అన్నారు. మంగళవారం జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలోని ఎన్ఐసీ హాల్‌లో సమాచార హక్కు చట్టం, గ్రామ సభ నిర్మాణ సామర్థ్యంపై పంచాయతీ కార్యదర్శులకు మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల అభివృద్ధి సంస్థ, తెలంగాణ పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో రెండురోజులపాటు నిర్వహించనున్న శిక్షణ కార్యక్రమానికి అదనపు కలెక్టర్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గ్రామాలను అభివృద్ధి చెందించడంలో పంచాయతీరాజ్ కార్యదర్శులు ముఖ్యపాత్ర పోషిస్తారని, పంచాయతీ కార్యదర్శులు అందరూ సమాచార హక్కు చట్టంపై అవగాహన పెంపొందించుకోవాలని సూచించారు. గ్రామాభివృద్ధి గ్రామసభపై ఆధారపడి ఉంటుందని, గ్రామసభ నిర్మాణం, నిర్వహణపై పూర్తి జాగ్రత్తలు తీసుకోవాలనన్నారు. ఈ శిక్షణ కార్యక్రమంలో పంచాయతీ జిల్లా అధికారి రామ్మోహన్‌రావు, రీజినల్ ట్రైనింగ్ మేనేజర్ హనుమంతు, రిసోర్స్ పర్సన్స్ కృష్ణ కోటేశ్వర్‌రావు, నర్సిరెడ్డి, పాల్గొన్నారు.

పకడ్బందీగా అమలు చేయండి

నాగర్‌కర్నూల్, ఏప్రిల్ 29 : జిల్లా వ్యాప్తంగా గ్రామాల్లో పారిశుధ్యం కార్యక్రమాలను పకడ్బందీగా చేపట్టాలని, ప్రతిఇంటికి మరుగుదొడ్డి తప్పనిసరిగా ఉండాలని అదనపు కలెక్టర్ దేవసహాయం సూచించారు. ముఖ్యంగా ఇంకుడుగుంతలను ఏర్పాటు చేయాలన్నారు. మంగళవారం జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలోని అదనపు కలెక్టర్ చాంబర్‌లో సంబంధిత శాఖల అధికారులతో గ్రామీణ నీటిసరఫరా, పారిశుధ్యానికి సంబంధించిన పనుల పురోగతిపై అదనపు కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. భూగర్భ జలాలు పెంపొందించడానికి ఇంకుడు గుంతల నిర్మాణం అత్యంత ఆవశ్యకమైనదని, నీటి అవసరాలను తీర్చడమే కాకుండా భవిష్యత్తరాలకు నీటిని అందించడానికి నీటికొరతను నివారించడానికి ఉపయోగపడుతుందన్నారు. డిసెంబర్ 2025 నాటికి అన్నిగ్రామాలు ఓడీఎఫ్ ప్లస్ మోడల్ గ్రామాలుగా మార్చాలని అధికారులను ఆదేశించారు. గ్రామాల్లోని ప్రభుత్వ కార్యాలయాలలో వ్యక్తిగత మరుగుదొడ్లు, ఇంకుడుగుంతలను విస్తృతంగా ఏర్పాటు చేయాలని, మురుగునీరు నిల్వ ఉండేచోట గుర్తించి ఇంకుడుగ